Regd. No. M. 38

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ చిత్రభాను పుష్య శు ॥ ౧ (౭-౧-౧౯౪౩.) గురువారము ● సంచిక ౬౫

రష్యావారి గొప్ప విజయములు

మాస్కో-రంగంలో వెలికిలూకీని పట్టుకొన్నారు

[illegible]

బర్మా

[illegible]

చైనా

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

ఆఫ్రికా

[illegible]

రష్యా

[illegible]



గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర పుష్య శు॥ ౧ గురువారము

మన టపా

హైదరాబాదు టపాశాఖవారు ౧౩౫౧ఫ. నివేదికను ప్రకటించినారు. ఇప్పుడు ౧౩౫౨ ఫసలీ సాగిపోవుచున్నది. ఇట్టి పాతనివేదికలు ప్రకటించుటవలన ఈకాగితాల కరువుకాలములో లాభము కానరాదు-

మనరాష్ట్రమున బ్రిటిషిండియాతో భిన్నించిన టపాకలదు. మన టపా స్టాంపులు కార్డులు బ్రిటిషువాటికన్న చాలాఅగ్గువ. ఇదొక గొప్పవిషయము. బ్రిటిషిండియాలో టపాస్టాంపులకును కార్డులకును అన్నింటికిని ధరలు ఎక్కించినారు ౩౦ ఏండ్లకింకట ఎంతధరయుండెనో అంత మాత్రమే ధరను ఇప్పుడే ర్పాటుచేసినారు. దానివలన బ్రిటిషిండియా ఏమి సంపాదించినది? టపా అగ్గువగా నుండినచో లాభం. ప్రజలు విరివిగా వ్రాసుకొందురు. టపాక్రయము మెక్కువైన ప్రజలు తక్కువగా వ్రాసుకొందురు. కవర్లలో వ్రాయు విషయాలను సంగ్రహముగ సన్నఅక్షరాలతో కార్డులపైననే వ్రాసుకొందురు. తుదిఫలిత మేమంటే ప్రభుత్వానికి ఎప్పటివలెనే ఆదాయం కాని ఎక్కువగాకలుగదు. పుట్టెమునూ నెలో మునిగినా ఒంటికెంత అంటవలెనో అంతేఅంటును. కావున ఈవిషయములో మా హైదరాబాదు ప్రభుత్వాన్నే మేము మెచ్చుకొనుచున్నాము.

మా రాష్ట్రానికి ఒకచిన్న గ్రహచారమున్నది మాకు తంతీఅధికారము లేదు రైల్వేవుర్యాన స్టేషనులలోమాత్రము అదికలదు. కాని స్టేషనులనుండి పల్లెగ్రామాలకు పోవుటకు ఏర్పాట్లు లేవు ప్రభుత్వమువారు ప్రతిస్టేషను చుట్టుపట్టులనుండే ఏయే గ్రామాలకు తంతీ తీసుకొని పోబడునో అట్టిపట్టీని సిద్ధము చేయవలెను. అట్టి గ్రామాలకు మనిషి తంతి తీసుకొనిపోయిన ఏమేమి కూలి యియ్యవలెనో నిర్ణయించవలెను. వచ్చినతంతీలను అర్థముచేసుకొనుఇంగ్లీషు పండితులు గ్రామాలలోనుండరు. వాటికి ఆ గ్రామాలభాషలో తర్జుమాచేసి మూలముతోసహా స్టేషనుమాస్టర్లుపంపునట్లు ఏర్పాటుచేయగలరు. ఈవిధముగాచేసి అట్టిపట్టీని ఆయాస్టేషనులలో అంటించిన కొంత సౌకర్యము కలుగును

తంతీ (టెలిగ్రాం) లేని లోపాన్ని తొలగించుటకై మన ప్రభుత్వమువారు టెలిఫోనులను కొన్ని జిల్లాప్రధానస్థలాలకు పెట్టినారు. కాని తాలూకాలవారికి పల్లెలవారికి ఏమిలాభం? పైగా టెలిఫోనులో మాట్లాడుట ధనికులకే అర్హమైనట్టిదని. బీదవారికి మత్య తరగతులవారికి అది యుపకరించదు. మనకు జలపాతాలవలన విద్యుత్తు ఏర్పడితే మన బీదవారుకూడా యిట్టి వైభవాలు అనుభవించుటకు అర్హులగుదురు.

మన టపాలో ఉత్తరాలు సరిగా పోవు. కొన్ని మధ్యననే మాయమగును కొన్ని తారుమారగును. ఒకరిఉత్తరాలు ఒకరికిచేరును. సరిగాచేరినా అవి రెండు వారాలతర్వాతకూడా చేరును. అను మొరలు పలుమారు వినుచుందుము, దీనికొక కారణము టపాజవానులకు ఉర్దూ తప్ప యితర భాషలు రావని చెప్పుదురు. సంవత్సరము ప్రభుత్వ ప్రకటన శాఖవారు ఇట్లు ప్రకటించియుండిరి. "ఏలైసంతవరకు ఉర్దూలో విలాసాలు వ్రాస్తే తొందరగా పొరపాటులేకుండా జాబులు గమ్యస్థానముచేరుతవి ఏమిలేకపోయిన తుదకు గమ్యస్థానము పేరు మాత్రమైనాఉర్దూలో వ్రాయండి." ఇది ఒకవిధముగా మంచిదలహానేకాని ఈపని ఊరక సిద్ధించుతుందా? దేశములో ఉర్దూనిర్బంధ ప్రతిఫలరహితవిద్యావిధానము ౫ ఏండ్ల ప్రణాళికా యుక్తముగా జరిపితే ఏమైనా సాధ్యమౌతుందేమో. తమపేరులను తమ మాతృభాషలో సగమువరకైనా తుదకు తల్క్రిందుగానైనా సరే వ్రాసేవారిని కూడా కలుపుకొని యిప్పుడు అనగా ౧౯౪౧ నాటి కొత్తజనాభా లెక్కల ప్రకారం మొత్తము హైదరాబాదు రాష్ట్రములో నూటికి ౭మంది చదువువచ్చినవారున్నారటకదా! మిగత ౯౩ మంది ఎట్లు వ్రాయవలెను. టపాజవానులకు ఉర్దూమాత్రమేవస్తే రాష్ట్రములో అందరున్నూ వారి దివ్యసౌకర్యానికై అలిఫ్బేలు నేర్చుకొనవలసినదేనా? అది అసంభవము. మరేది సంభవము? ఆ టపాజవాను మహాశయులనే తెలుగు మరాటీ కర్ణాటీ లిపులను నేర్చుకొనుటకై కొన్ని మాసాలపాటు పగటిబళ్ళలోవేసి సాధనచేయించుట సంభవము- ఉర్దూలిపితో పాటు ఇంగ్లీషును మూడుముల్కీలిపులనునేర్చిన వారిని ప్రతి టపాఖానాలో గుమాస్తాలనుగా ఏర్పాటు చేయవలెను. వారు జాబులపై ఉర్దూలిపిలేనిచో గమ్యస్థానం పేరైనా ఉర్దూలో వ్రాసిపెట్టి పంపుచురావలెను. అంతేకాక ప్రజలున్నూ ఒక నియమమును పాటించవలెను. తమకు ఉర్దూవచ్చినచో ప్రకటనశాఖ వారుకోరినట్లుగ గమ్యస్థానముపేరైనా ఉర్దూలో వ్రాయవలెను. ఏజిల్లాకు తమ జాబులను పంపుదురో ఆజిల్లాలోని ప్రధానభాషలోనే విలాసములు వ్రాయవలెను. తమకు రాకుంటే వచ్చినవారిచే వ్రాయించవలెను. ఆవ్రాతనుకూడా తాళ్ళపాక వారి కవిత్వంకొంత మాపైత్యంకొంత అన్నట్లుగా గొలుసువ్రాత, చిత్తువ్రాత, వ్రాయకుండా విడివిడిగా అచ్చుఅక్షరాలు వ్రాసినట్లు వ్రాసితీరవలెను. ఆవిధముగా వ్రాయకుంటే కొద్దిజీతముపొందే టపాజవానులు — కోట్లజాబులను ఏటేట పంచిపెట్టేజవానులు — వ్రాతగాండ్ల గొలుసులను చిక్కులను అక్షరాలముళ్లను ఆదేపనిగా విడదీయుచు పరిశోధించుచుంటూ ఉండజాలరు మూడుకాసుల వస్తువునకు ముప్పందుముబోడుగ అనినట్లుగా వారు రెండుపైసల కార్డుపై చిక్కుచిత్తులను పరిశోధించజాలరు. గనుక నింపదగిన విషయమింకొకటి ఏమనగా ప్రతి జాబుపై విలాస మెట్లుండవలెనో టపావారు బాగా ప్రచారముచేసి తెలుపవలెను. విలాసములో మొట్టమొదలు గమ్యస్థానముపేరు తర్వాత అదే టపా క్రిందఉన్నదో ఆ టపాస్థలముపేరు, ఆ టపా అప్రసిద్ధస్థలమగుచో అదేతాలూకాలోనిదో, వ్రాయవలెను. అటుతర్వాత ఎవ్వరికి చెందవలెనో వారిపే రుండవలెను. అమనిషి వివరముకూడా యుండవలెను. ఈవిధముగనో మరేదైన మేలైన విధముగనో ప్రజలకు తెలియునట్లుగా రాష్ట్రమంతటను ఒకేవిధమగు పద్ధతిని ఏర్పాటుచేయవలెను.

మనరాష్ట్రములో ౧౩౪౦ ఫ. లో ౧౧౨౫ అన్నివిధములగు టపాస్థలాలుండినవన్నారు. అన్నివిధములగునవి అంటే ఏమర్థం? టపాజాబులువేసే డబ్బాలుకూడా ఇందు చేరునా? లేక టపాస్టేషనులు మాత్రమే లెక్కింపబడినవా? టపాస్టేషనులే ఆఫీసులే అని అనుకొందము మనరాష్ట్రంలో ౨౨౦౦౦ వరకు గ్రామాలున్నవి. ౧౫ గ్రామాలకొక టపాకచేరి యుండవలసి వచ్చినచో ౧౫౦౦ టపాస్థలాలుండవలెను. జాగీర్లలో పాయిగాలలో ఎక్కువశ్రద్ధ కలిగినచో యీ లోపము తొలగును. మరియు వీలైనంతవరకు వారానికి రెండుమారులైనా ప్రతిపల్లెకు టపా వెళ్లుపట్టి సౌకర్యము కలిగించుట అవసరము. ఇప్పుడు ఏటేట ౨ లక్షల ౧౫ వేలకు పైగా టపానుండి లాభమువచ్చుచున్నదని వ్రాసినారు. కావున ఎక్కువ వ్యయమగునను భయముతో పనిలేదు. పైగా వ్యయమెక్కువకాదు ఎక్కువసౌకర్యాలున్నవని ప్రజలకు తెలిసిన టపాను ఎక్కుగా ఉపయోగింతురు. టపాశాఖవారు ఆచిరకాలములో తమ టపాలో పములు లేనట్లుగాను, అందరికీ అది ప్రీతిపాత్రమగునట్టిదిగాను చేయవలెను. ప్రజలకు ముఖ్యముగా పల్లెలలోని వారికి టపాశాఖవలన ఏమేమి యిబ్బందులున్నవో తెలుసుకొన గోరుచున్నాము. గ్రామజనులు ఈ విషయములో మాకు తోడ్పడుదురని నమ్ముచున్నాము.

శ్రీ వేమన ఆంధ్రభాషా నిలయములో

గౌరన కవిజయంతి

హైదరాబాదు నగరములో గాంధర్లీలో శ్రీ వేమన ఆంధ్రభాషా నిలయమందు ౧౯ బహమన్ ౧౩౫౨ ఫ- నాడు సాయంకాలము ౬ గంటలనుండి గౌరన కవిజయంతి జరిగినది- మొదట విద్వాన్ పి-కృష్ణమూర్తిగారు ద్విపద వాఙ్మయ పరిణామమును చెప్పి అందలి రసస్ఫూర్తికి ఉదాహరణములను కొన్ని ద్విపద భాగములను వినిపించిరి-పిమ్మట విద్వాన్ కె-వి- నరసింహాచార్యులుగారు ద్విపదకావ్యమేవిధమునను కావ్యములో తక్కువది కాదనియు రసస్ఫూర్తికి వర్ణనాచమత్కృతికి అలంకార సంపత్తికి ద్విపదకావ్యము ప్రశస్తమైనదనియు కవిచేతిలో తక్కువగ తన్ను తక్కువనియు చెప్పుచు ప్రతిభావంతములైన గౌరన రచనలనుండి తగినన్ని ఉదాహరణముల నొసగిరి.

సభకధ్యక్షత వహించియుండిన శ్రీ ఇ-సీతారామరావు ఎం_ఎస్-సి-గారుద్విపద వాఙ్మయమున శ్రీనాథాదులతో సమస్థానమును అలంకరించిన గౌరన సోమనాథుల జయంతిని ఆచరించుట ఆంధ్ర భాషాభిమానుల కర్తవ్యకర్తవ్యమని నుడివలెక్క చెప్పిరి.

నిలయ కార్యదర్శి శ్రీ కొమ్మరరాజు సుబ్బారావుగారు అందరిని అభివందించుటతో సభ ముగిసెను.

హైదరాబాదు నగరంలో జొన్నలధర యిట్లుండవలెనని ప్రభుత్వము నిర్ణయించినది-

తెల్లజొన్నలు పల్లాలకి ౧౫రూ-చిల్లర
„ „ ౧౬ „ టోకు
౧ రూ॥ కు ౭ సేర్లు
పచ్చజొన్నలు పల్లాలకి ౧౪ చిల్లర
„ „ ౧౫ టోకు
౧రూ-కు ౮ సేర్లు

రాష్ట్రమునుండి బయటికి ఇకముందు ఉలవలు పంపకూడదు-పంపితే ౩ ఏండ్లవరకు జైలుశిక్ష కలదు...

ఇకముందు హై-రాష్ట్రం కచ్చేరీలలో "తైనాతీ" అనియాజకము కాకపోతే కొత్త నౌకరులు ఏ అధికారులున్నా చేయకూడదని ప్రభుత్వము శాసించినది- ... ...

ఇకముందు హై-రాష్ట్రంలో ప్రభుత్వంవారి పుట్టని ఎవరున్నా గంధకద్రావకం [కేసాబ్-గంధకం ఆసిడ్] అమ్మకూడదు.

విద్యాశాఖాధికారులగు జాఫరీ గారు ఉపకారవేతనముపొందుచున్నారు-అటుపై వారు ఉపకారవేతనముపొందుచున్నారు-వారిస్థానములో ఇప్పుడు సయ్యదుఅలి అక్బరుగారు నియమితులగుచున్నారు. ... ...

హై-రాష్ట్రంనుండి ఇకముందు మిరపకాయలు ఎగుమతి చేయకూడదు-చేసిన వారికి ౩ ఏండ్లవరకు జైలుశిక్ష- ... ...

విజ్ఞానవర్ధని

● ముంతెడునీళ్ళకు ౩౦౦౦౦ రూ॥.

కాసీమ బందీఖానుదర్యాను. అతని నౌకర్లు సాగరు కట్టమీదుగా పోతూతో బారాకాముతో నిర్బంధంముగా తీసుకొని వెళ్లుచుండిరి. వెంట పోతూతో అతని కుమారుడు చిన్నవాడు ఖుదాబాదా అను పేరుగలవాడుండెను. ముందు మొగల్ సర్దారు మొగల్ సేన. మధ్య ఖైదీలు. అరవై వింతగా వింతి కరకరలాడు చుండిన, బాలుడను ఖుదాబందా నీటికొరంగాలు చూచి "బాబా! దప్పికౌతది. నీరు త్రాగింతవా" అని అన్నాడు. మొగల్ సైన్యాన్ని ఒక ఏడాదిపాటు ముప్పతిప్పలు పెట్టి మొగల్ చక్రవర్తి బాదుషాకు కంటకమైన కాసీమ పేరుమోసిన దక్కన్ సామ్రాజ్యాధిపతి ఈనాడు తన చిన్నికుమారునికోరిక తీర్చుటకు "కొత్తకోట" గాకపోయినాడు. ఏమిన్నీ పలుకకుండా ఉండినాడు, మరికొంతదూరం వెళ్ళగా బాలుడు మరింత దీనముగా "ఏమిరా బాబా, నాకు నీళ్లిప్పించవా" అన్నాడు. కాసీమ కంటనీరు ఆగలేదు గాను బయటికి తొంగిచూచినాడు, సిపాయీలకు నీరుత్రాగుటకై ఒక భిక్షే తోలుసంచిలో నీటినొక చేతపట్టి మరొకచేత ఒక ముంతను పట్టుకొని సైన్యం వెంటనడుస్తు ఉండినాడు ఒక సవారుతో కాసీమ ఇట్లన్నాడు-"ఆ భిక్షిని [నీటివానిని] ఇటు రమ్మంటావా?" సవారు అట్లేచేసినాడు- భిక్షితో "ఓయీ ఈబాలునితో ఈబాలునికి నీరుత్రాగుటకై ఇయ్యగలవా" అని అన్నాడు-ఎంత ఖైదీయైనను నిన్నచక్రవర్తిగా నుండిన ఆతేజస్వి లిటి యూత పెట్టుక్కునా అని శంకించుచు బాలుని చేరుతో భిక్షి నీరందించెను-బాలుడు కడుపార త్రాగినాడు- ముంతను కాసీమ భిక్షికి తిరిగి యిచ్చినాడు- ముంతలో దీపము పెట్టినట్లుగా ఒక వెలుగు వెలిగినది- భిక్షి అదరిపడి లోపల చూచినాడు,, ౩౦వేల రూపాయలకన్న ఎక్కువ విలువచేయు రత్నాల ఉంగరం అందున్నది- అది కాసీమవద్ద ఉండిన తుది ఆభరణం- భిక్షి బ్రహ్మానందములో మునిగిపోయినాడు- ఆనోటఈనోటపడి ఆవార్త ఔరంగజేబు చక్రవర్తికి తెలిసింది- ౨౦౦ రూ॥ భిక్షికి పంపి ఆ యుంగరాన్ని లాగుకొన్నాడు-

● మహారాణీ శాంతలానటి

పూర్వం విరాటరాజుబిడ్డ అర్జునివద్ద నాట్యం నేర్చుకొనెను- ఈకాలములో హిందూస్త్రీలలో భోగంసానులకే నాట్యం చెల్లుతుంది- మధ్యకాలములో అనగా క్రీ-శ- ౧౧౨౩లో హోయిసల రాజగు విష్ణువర్ధనునిభార్య శాంతలమహారాణి శ్రవణబెల్గోళలో ఒక గొప్ప జైనాలయమును కట్టించెను- తనపేరనొక శాసనమును చెక్కించెను- ఆశాసనములో ఒక వాక్యమిట్లున్నది- "దానచింతామణి సకల కళాకళ పారంగతా, అభినవరుక్మిణి, పతివ్రతాప్రభావ ప్రసిద్ధగీతా:......గీతవాద్య నృత్య సూత్రధారా జినసమయ సముదిత ప్రాకార......శాంతల మహారాణీ" దీన్నిబట్టి మహారాణి సకలకళలు గీతము వాద్యము నృత్యము నేర్చుకొని దాన్ని ప్రకటించుకొంటే అది తప్పుకాకుండెడునదికదా పైగా గౌరవముగా రాణింపబడ్డ క్రిందటికాలం భావింపబడుచుండెను-

---

దుకాణములను తెరచే అధికారము

కలకత్తాలో క్రొత్త ఆజ్ఞ

కలకత్తాగెజెట్టులో ఒకక్రొత్త ఆజ్ఞ ప్రకటితమైనది దానివల్ల కలకత్తా నగరంలో శత్రువిమానాలు వెళ్ళిపోయినవని హెచ్చరిక చేయబడిన తర్వాత ౨౪గంటలు దాటిపిమ్మట కూడ తెరువబడనిబియ్యము, గోధుములు, మరికొన్ని వస్తువులను విక్రయించు దుకాణాలను, గోదాములను స్టోరులను బలాత్కారముగ తెరచుటకు కొందరు అధికారులకు అధికారమొసగబడినది- వాటిని తెరచి ఆఅధికారులు తమకిష్టమువచ్చినట్లు ఆపదార్థములనువినియోగించవచ్చును- పిండి,పప్పులు నూనెలు,అగ్గిపుల్లలు అమ్మే దుకాణాలుకూడ ఇందులో చేరును- డిసెంబరు ౨౪నుండి బెంగాలుప్రభుత్వమువారు నియంత్రించిన బియ్యము, పప్పుచక్కెరలస్టాకులను బెంగాలు రాష్ట్రపు సివిల్ సప్లయిల డైరెక్టరుగారి అనుమతిలేనిది తొలగించుటకు వీలులేదని మరొకఆజ్ఞ చేయబడింది-

మరియొక కలకత్తాలోని పిండిగిర్నీల యజమానులు ప్రతిరోజు తాము తయారుచేసిపిండి పరిమాణపు లెక్కను ఆనుయనాదు సివిల్ సప్లయిల కంట్రోల్ అధికారికి తెలుపవలెనని ఇంకొకఆజ్ఞ చేయబడినది-

మొదట కలకత్తాలోని ఒక రైల్వేస్టేషనుపగాని ప్రీమియస్టేషనుకుగాని పంపుట కేర్పాటుచేసిన సరకులను తిరిగి వేరొక స్టేషనుకు పంపుటకూడ తగదని ఆజ్ఞ చేయబడింది-

---

పూర్ణచంద్ర హారిక్రేన్ అనువారు దొంగతనంగా ౫౭౭ డబ్బాల క్యాలియోనును పట్నము తీసుకొనిపోవుచుండగా పోలీసువారు పట్టుకొని కోర్టులో ౫౦౦జుర్మానా వేయించినారు- డబ్బాలన్నీ జప్తిచేయబడినవి-

... ...

గతిశనివారం కు-క-బిరాజుమూరరాజా గారు బాగెఆమ ప్రదర్శనములో ఉత్తమమైనవాటికి బహుమానాలిచ్చిరి-ఈప్రదర్శనమును ౨ లక్షలమంది చూచినారు- ... ...

౫౩ఖండాలవారు సామంతులు ఈరవంటలనుండి హల్వాబజారు హుస్సేనుగంజిలో ఖాదీ ప్రచార సంఘమువారి సభ జరుగును-

... ...

ఎవరికి౫ఎకరాలకంటె తక్కువభూమికలదో అట్టివారు "నీరు"జాతులవారికి మాల్ ౫౫రూపాయల మినహాయించకుండా సెలవులు ప్రకారము వివాసాగరుకింద ఇతరులకుఆమధ్యలో నీ భూములకు ౫ఎకరాల హద్దువరకు ప్రతి "నీరు" కులం వారికిచ్చునట్లు హైదరాబాదు ప్రభుత్వంవారు శాసించినారు-

హైదరాబాదురాష్ట్రములో ఖాక్సార్లకు ఏవిధమైనయుండిన ఆంక్షలు ప్రభుత్వమువారు ఎత్తివేసినారు—కాని ఖాక్సారులు యుద్ధకాలములో యూనిఫారములు మిలిటరీ సార్జంట్లు, మున్నగుచేసే యూనిఫారాలు ధరింపకూడదు-పరేడ్ చేయకూడదని శాసించినారు- ... ...

ఇస్లాముదే పైచెయ్యి

ఖాక్సార్ల ఉద్దేశము

నబ్బుపత్రికలో ఇట్లు వ్రాసినారు-

ఖాక్సారుపుద్యమనాయకులైన అల్లామామష్రకీగారు లాహోరునకు వెళ్లుచు ఢిల్లీ స్టేషనుగుండా వెళ్ళిరి-వారినిచూచి వారితో మాట్లాడుటకు కొందరు వెళ్ళిరి-కతిపయులు వారికి సలామీ యిచ్చుటకు వెళ్ళిరి-అల్లామాగారు వారి కుపన్యసించుచు ఇట్లనిరి, "ఖాక్సార్లు తుదకు ఇస్లామునే పైచేయిగా యుండేలాగుచేయుటలో విజయము పొందుదురు. ముసల్మానులు వారలందరు ఐక్యతపొంది యుండుము - మంచిగా కైయుందుము"

అల్లామాతో కలియుటకు హైదరాబాదు నుండి వెళ్లినను ఢిల్లీ ఖాక్సార్ల నాయకులు పోయిరి-వారికి అల్లామా అవసరమగు బోధలు చేసిరి-

---

రాయచూరు ఉస్మానాబాదులనుండి నల్గొండజిల్లా నిజామాబాదుకు పశువుల మేతలు తీసికొనిపోకూడదని శాసింపబడినది- ... ...

గోధుమలసప్లయి రాష్ట్రంలోతక్కువైంది కొవున ఆహారములో వెలువడిననదానిలో సగమైనగర మాంసాహారులకే సప్లయికాగలదని ప్రభుత్వము ప్రకటించుచున్నది- ... ...

పంజాబు క్రొత్త మంత్రివర్గము

సికిందర్ హయాతుఖాన్ గారిమరణానంతరము పంజాబుప్రభుత్వమునందలిమంత్రులు రాజీనామాలిచ్చిరి-

సికిందరు గతించుటచే కూడా డెడ్లాక్ అయి కర్నల్ ఖిజర్ హయాత్ ఖాన్ టివానా గారికి గవర్నరు గారుపన్నిచ్చినది. క్రొత్త మంత్రివర్గమేర్పరుచు అలోచించవలసినదని కోరిరి-కర్నలుగారు దాని మాలిక్ ఖిజర్ ఖాను గారంగీకరించిరి-

గవర్నరు మాలిక్ ఖిజర్ ఖాను గారిని ముఖ్యమంత్రిగా నియమించి, ఆయనసలహాపై సర్ సికిందర్ మంత్రివర్గములో మంత్రులుగా నుండినవారిలో అనగా, గౌ॥ సర్ చోటురామ్ గౌ॥ సర్ మనోహరలాల్, గౌ॥ మియాఅబ్దుల్ హై గౌ॥ సర్దార్ బల్దేవ్ సింగు గారలను క్రొత్త మంత్రివర్గములో నియమించినారు-

మరియొక మంత్రి నియామకము దరిమిలాను ప్రకటించబడవచ్చును,

క్రొత్తప్రధాని పైనిక సంప్రదాయమునకు చేరిన బలసంపన్నుబంధమునకు చెందినవారు-జనరల్ సర్ ఉమర్ హయాతుఖాన్ టివానా గారి కుమారుడు-

ఖమ్మం తాలూకాలో

చలిజ్వరమువలన జననష్టం.

ఖమ్మం తాలూకాలో యెక్కువగా చలిజ్వరము యొక్క వ్యాపకమున్నది. చలిజ్వరము వలన జననష్టముకూడా యెక్కువగా నున్నది. చలిజ్వరమునకు కొంతసౌకర్యము కల్గుచున్నను లోయికది. రోగులకు దగ్గరకు వెళ్ళి క్వయినా మిక్చర్ మందుచున్నకొవా కనపడదు. క్వయినా యిన్జక్షను ట్యాబులెట్లకూడా విపరీతముగా పెరిగిపోయినవి. కొంతవరకు చేయగలిగిన పేదజనులకు లభించుటకు యిబ్బందులు కల్గుచున్నవి. యీకొద్దిగా లభించుచున్న క్వయినాకొనగల శక్తి గలవారికి సరిపోవుటలేదు. ఇంక లేదలగతి చెప్పవలయునా! యేరో పాపులనేకులుకలిగిపోయిన అకాల మరణములు సంభవించుచున్నవి. యీమందులను యింతవద్ద మొత్తముమ ఇచ్చిం అధికారులు వారికి కలిగినా!

ఇట్లు
చిర్రావూరి లక్ష్మీనరసయ్య
తా॥ స॥ కార్యదర్శి.

ఆంధ్రబాలికా పాఠశాల

(వ్యా-వి-) [ఖమ్మంమెట్టు]

యీజనవరి ఒకటితేదీన శ్రీయుత నార్లాల్ ప్రభుత్వ శాఖవారి సహాయముకు బొంబాయి సందర్శనమునకు వారి ఆత్మకులంతిరారోగమునకు ఆంధ్రబాలికా పాఠశాలకు పాఠశాల వార్షికోత్సవము వైభవముగా కాంగ్రెసు కృతార్థులైరి.

ఈబాలికా పాఠశాల వార్షికోత్సవము యీ జనవరి ౩-౧-౪౩ తేదీలలో వరంగల్లు నుండి వచ్చిన అధ్యక్షతన జరుపబడునని తెలియవచ్చినది. ఇట్టి శ్రీ కుచెవాడ గారి దయవలన యీపాఠశాల సైన్యనిపేక్ష రూ ౨౦౦ వంతున పాఠశాలకు యిప్పించబడినది. ఈపాఠశాల స్థానిక బాలికలవిద్యకు ఎంతయు ప్రోత్సాహకముగా నున్నది.

ఓరుగల్లుజిల్లా ద్వితీయ ఆంధ్ర మహాసభ ఆహ్వానసంఘ స్థాపన

ఈ ౩ తేది ఆదివారము ఆంధ్ర మహాసభయొక్క యిచ్చోట కాంగ్రెసు కమిటీ యీజనవరి సమావేశము జరిగినది. శ్రీ బద్దిలాల్ లావురి గారు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కే-డి-రాఘవరావుగారు వుపాధ్యక్షులు [ఉపాధ్యక్షులు]. శ్రీ పరశురామ ప్రసాదరావు గారు ప్రధానకార్యదర్శిగను, మరియు ఆయిదుగురు కార్యదర్శులుగను మరికొందరుసభ్యులుగను ఎన్నుకొనయినది. మరుసటి సమావేశము లో స్థలము తేదీలనిర్ణయము జరుగును. రాబోవు సమావేశము ఛాయిక్నంవియార్ ౧౦ తేది ఆదివారమున సాయంత్రము ఘంటలకు కాంగ్రెస్ కల్లిస్టేషన్లో జరుగును.

ఇట్లు
నే- జగన్నాథరావు
తా-క- కార్యదర్శి.

ఖమ్మం రోగులకు ప్రకటన

హకీం అలీఖాన్ సాహెబుగారు, ఖమ్మం లోకలిఫండ్ దవాఖానాలో యున్నారు. అనేకములైన రోగులువచ్చి పరీక్షచేయించుకొని త్వరలో లాభమును పొందగలరు. ఇదివరకు చికిత్సవలన లాభము లేని రోగులుకూడా ఈ చికిత్సవలన లాభము పొందగలరు.

మేనేజరు: దవాఖానా మనసీవాల్ ముల్కి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1943 సంవత్సరపు 3 ౦/౦ డిఫెన్సు బాండ్లు కొనువారికై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1943 సంవత్సరపు 3౦/౦ డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడిన రేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు కొనదలచుకొనిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలయును రు. 100 అకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి సంవత్సరములోగా కొన్ని వాయిదాల్లో యెప్పుడైనను పూర్తిగా చెల్లింపవలయును.

(4) బాండు నిలువపూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తుమొత్తముపై బ్యాంకువారు సాలుకు 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండ్లయొయ్యబడును.

(6) బాండు మొత్తము పూర్తిగా చెల్లించినతరువాత ప్రతిఏట 2 1/2 వడ్డిలెక్కించి, బాండు యియ్యబడినతేనుండి సరియైనవడ్డి చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అవసరమైనయెడల బ్యాంకువారు దానిని మార్పుకొనుటకు ప్రకారము ఏమియుండిన యితరవడ్డీ కొంతవరకు తగ్గించి దానిపైయుంచి చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగతపైకము యిత్తురు.

హైదరాబాదు-దక్కన్ } మేనేజరు.

88—8—48 } కె. జె.. వికాస్

ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభ

స్వర్ణ తాంబ్రం

హానగ్రాఫు అనగా దక్కను ఫోటోపని
మరియు అన్ని విధముల ఫోటోల మానులు చాలాయున్నవి

హానాగ్రాఫు స్టూడియో

ఆబిదుబిల్డింగు హైదరాబాదు - దక్కను

స్టాంపుసైజునుండి మనిషి ఫుల్‌సైజువరకు మేము మిమ్ములను మెప్పించునట్లు ఫోటోతీయగలము. మీకు ఫోటో గ్రాఫు కావలసిన హానాగ్రాఫునుజ్ఞప్తి చేసుకొనుడు

జనానాస్త్రీలకు ప్రత్యేక సౌకర్యములు గలవు

వెంకటేశ్వరఆయుర్వేద నిలయము

చింతలూరు


శాస్త్రీయమైన 238 రకములఆయుర్వేద ఔషధములు లభించును

బ్రాంచిలు { సికింద్రాబాదు. 6726 కింగ్సవే
వరంగల్. కొత్తబజారు.

ప్రకటన

ఇందుమూలముగ సమస్త జనులకు తెలియజేయడ మేమనగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురమునందలి ఔషధములను విక్రయించుటకు, కొన్నికాలము ఏజంటుగా పనిచేసినాడు. సుమారు రెండు సంవత్సరముల క్రితమే, ఆయనను మా కంపెనీ ఏజంటుపదవినుండి తొలగించినాము, అతనుఅమ్ము ఔషధములకు కంపెనీవారు ఏమాత్రము బాధ్యులుకారు. మా బ్రాంచిఆఫీసును 6726 కింగ్సువే, సికింద్రాబాదులో స్థాపించినాము. వలయువారు సదరు బ్రాంచికి స్వయముగా వచ్చిగాని ఉత్తరములద్వారాగాని మామందులను బడయగలరు.

ఇట్లు,
రెడ్డి అండ్ కో (రిజిష్టరు)
గోపాలపురం, (తూ. గోదావరిజిల్లా)



శుభసందేశము

శుభసందేశము — శుభసందేశము

మేము జనత ఆగ్రహమును లక్షించి రికార్డులు అమ్మకం ప్రారంభించినాము అన్నివిధముల రికార్డులు మావద్ద దొరకగలవు. ఒకసారి మాదుకాణము కో వ్యాపారము ప్రారంభించి మమ్ములను కృతార్థులు చేయగలరు.

మావద్ద అన్నివిధముల వాయిద్యాల — గ్రామఫోనులు — రికార్డులు — రేడియోలు దొరకగలవు.

జిల్లా కాలువారలకు వి. పి. ద్వారా పంపగలము —

دی جنرل میوزیکل مارٹ
فروخت و درست جملہ آلات موسیقی
روبرو معظم جاہی مارکٹ حیدرآباد دکن

ఈ క్రిందిదుకాణము జ్ఞాపకముంచుకొనుడు

జనరల్ మ్యూజికల్ మార్టు

— హైదరాబాదు దక్కను

ప్రఖ్యాతిగాంచిన 12 వ వారము

వచ్చేవారు పోయేవారు దీనినిచూచి ఆనందములో ఓలలాడుచున్నారు

శ్రీ రాజరాజేశ్వరీవారి తెలుగుచిత్రము

సుమతి

నటీనటకులు — కన్నాంబ, సి.యస్.ఆర్., బళ్లారి లలిత, రామకృష్ణశాస్త్రి

రాజేశ్వర్ టాకీస్

సికిందరాబాదు

"పోతన" ... రాబోతున్నది

జర్మనీ — అమెరికను

ఎలక్ట్రిక్ - యంత్రము

సప్తధాతుక్షీణము, నపుంసకత్వము, శుక్లస్ఖలనము మొదలగు దోషములను నూటికి నూరుపాళ్లు నమ్మకముగా నయముచేయగలము ... శక్తిని నాలుగుగంటలలో తిరిగి పొందవచ్చును.

డా॥ హిందీసాహెబు యర్. డి. (అమెరికా)
బంగారుపతకములు పొందినవారు

ప్రొప్రైటరు ప్రీమియర్ ఎలెక్ట్రో మెడికల్ హాస్పిటల్

సిద్ధిఅంబరుబజారు (... ఎదురుగా) హైదరాబాదు-దక్కను

పండిత ...

కాయసిద్ధిరసాయనము

దీర్ఘరోగములనన్నిటిని బోగొట్టును

100 సంవత్సరములు నిస్సంశయముగ జీవింపజేయును

యునైటెడ్ ప్రెస్సువార్త ప్రకారం 21—9—1942 తేదిగోల్కొండ పత్రికలో ఇట్లు

వ్రాయబడినది- నాందేడులో 135 ఏండ్ల వృద్ధుడు

నాందేడులో ... 135 ఏండ్ల వృద్ధు ... 10 మైళ్ళ ... 30 ఏండ్ల ... 18 రు 60 ... 4 ... 0-1-6 ... 100 ... 40 ...

డాక్టర్ రత్నం అండ్ సన్సు ... హైదరాబాదు - దక్కను

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుట చాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్ది ఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహించుట మామూలీ పనికాదు. నగరములోని వైద్య మహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు అందిచ్చుచుండిరి. కాని ఇప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి చాలా వెలగల ఔషధములు, భస్మములు, ద్రావకములు, సర్బతులు మొదలగునవి సులభముగా సంగ్రహించవచ్చును.

మేనేజరు.

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

మహారాజ ... హైదరాబాదు. దక్కను

(Kisan ...)

అఖిలభారత హిందూమహాసభ

ఆమోదించిన తీర్మానాలు

శ్రీ

అఖిలభారత హిందూ మహాసభ యొక్క వార్షికసమావేశము డిసెంబరు 30, 31 తేదీలలో జరిగినపుడు ఆమోదించబడిన తీర్మానాలలో ఈక్రింది వి ముఖ్యములు;—

"ఇప్పుడు భారతదేశ రాజకీయపరిస్థితిలో యేర్పడిన ప్రతిష్టంభనమును తొలగించుటకు ఢిల్లీలో జరిగిన అఖిల భారతీయ హిందూమహాసభ కార్యసమితి సమావేశములో నిర్ణయించబడిన షరతులను యీ సభవారు [అఖిలభారత హిందూమహాసభ] స్థిరపరచుచున్నారు. ఇండియాలో నున్న అన్ని రాజకీయ పక్షములను, అన్ని సంఘములకును అన్ని మతములకును ఐకమత్యమును కలుగజేయుటకు మహాసభవారిచే నియుక్తమైన ఉపసంఘము చేసిన ప్రయత్నము పూర్తిగా సఫలమయినందుకు యీ సభవారు అధికమయిన సంతృప్తిని వెల్లడించుచున్నారు బ్రిటిష్ ప్రభుత్వమువారు ప్రతిష్టంభనము తొలగించుటకు స్వయముగా పూనుకొనకుండుటయు, పరిపాలనాధికారమును దేశీయులకు వశపరచుటకును అంగీకరించక పోవుటయు దేశములో రాజకీయ పరిస్థితులు పూర్తిగా చెడిపోవుటకు కారణమని యీసభవారు నిర్ధారణగా అభిప్రాయపడుచున్నారు.

ప్రపంచములో యిప్పటివరకు యేదేశములోగాని అన్ని పక్షములకును అన్ని విషయములలోను సంపూర్ణమైన ఐకమత్యము కలిగియుండలేదు. కాబట్టి ఇండియాలో అన్నిపక్షములకును అన్నివిషయములలోను సంపూర్ణమైన ఐకమత్యము కలిగినకేగాని ప్రభుత్వాధికారమును భారతీయులకు వశపరచుటకు వీలులేదని పట్టుబట్టుట విపరీతము. రాజకీయాధికారమును భారతీయులకు వశపరచుటకు వారికిష్టములేక పోవుట యొక్కటే నిజము.

బ్రిటిషు ప్రభుత్వము బహిరంగముగా ముస్లింలీగుకు మొదటినుండియు ప్రోత్సాహమును కలిగించుచునే యున్నది. ఇపుడుకూడ వారిపద్ధతి మారలేదు, హిందూమహాసభ మొదలగు అన్ని పక్షములును పాకిస్థాను సిద్ధాంతమును అంగీకరించినకేగాని యితరపక్షములతో సమాధానపడుటకు తాము ఎన్నటికిని అంగీకరించమని ముస్లింలీగు మొండిపట్టు పట్టుటకు బ్రిటిషుప్రభుత్వము, లీగుకిచ్చుచున్న ప్రోత్సాహమే ముఖ్యకారణము. ముస్లింలీగు కోర్కె అసాధ్యమైనది దీనికంగీకరించినయెడల దేశమునకంతటికిని, ముఖ్యముగా హిందువులకు అధికమైన నష్టము కలుగును. కనుక హిందూ మహాసభవారు యెన్నటికిని దీనికి అంగీకరింపజాలరు.

"భారతదేశము రాజకీయములోను భౌగోళికస్థితిలోను అఖండముగానే యుండవలెనని మాంటేగ్యూ చెమ్స్‌ఫర్డ్ గారు తమ ఉపన్యాసములో స్పష్టముగా తెలిపిరి. కనుక క్రిప్సువారు తెచ్చిన సూచనలలో తెలుపబడిన దేశవిభజన పద్ధతిని బ్రిటిషు ప్రభుత్వమువారిప్పుడు మార్పుకొనవలెను.

అఖండ హిందూస్థాన సిద్ధాంతమునకు బ్రిటిషు ప్రభుత్వము, దేశములో అన్ని పక్షములును అంగీకరించినయెడల అన్ని అల్పసంఖ్యాక సంఘములకును అన్ని హక్కులును లాభములును పూర్తిగా లభించుటకు కావలసిన సహేతుకమైన సర్దుబాటులను చేయుటలో మహాసభవారు అన్ని రాజకీయ పక్షములతోను కలిసి పనిచేయుటకు సిద్ధముగానే యున్నారు. భారతజాతీయ ప్రభుత్వము యెప్పటికిని అఖండముగానే యుండవలెను కనుక ఈ అఖండత్వమునకు భంగము కలిగించునట్టి యే [illegible] మహాసభవారెన్నటికిని అంగీకరించరు. ఈ అఖండత్వము మహాసభకు ముఖ్యతమమని యీసభవారు మరొకసారి నిర్ధారణగా ప్రకటించుచున్నారు.

కేంద్రప్రభుత్వము మిక్కిలి [illegible] నుండవలెను దానికి రాజ్యాధికారము [illegible] వలెను. ఇందుకు తగిన యేర్పాటులను చేయకుండ రాష్ట్రములకు రాజ్యాధికారము నీయుగూడదు—[illegible] నిర్ణయాధికారము కేంద్రమునకు మాత్రమే యుండవలెనుగాని రాష్ట్రములకు [illegible] గూడదు

వివిధతీర్మానాలు

"[illegible]

ఈ సభవారు వెంటనే యీపద్ధతిని మార్చివేయవలెనని ఈసభవారు కోరుచున్నారు"

ప్రత్యక్ష చర్య

"దేశమునకు స్వాతంత్ర్యము లభించునట్లు చేయుటకొరకును దేశమును విభజింపకుండ చేయుటకొరకును మహాసభవారు ప్రత్యక్షచర్యను ప్రారంభించవలెను."

వివిధవర్గముల వారల హక్కులు

"ఇండియాలో ప్రజలకందరికిని ముఖ్యముగా అల్పసంఖ్యాక సంఘములకు విధిగా సంక్రమించిన ప్రత్యేక సౌకర్యములు, బాధ్యతలు, హక్కులు, గౌరవస్థానములు మొదలైన వాటిని [illegible] ప్రజలలో [illegible] విపరీతాభిప్రాయములున్నవి, వీటిని తొలగించుట మహాసభవారికి ముఖ్యకర్తవ్యమై యున్నది. కనుక యిండియాలోని ప్రతివ్యక్తికిని ముఖ్యముగా అల్పసంఖ్యాక సంఘములకు చెందిన వ్యక్తులకును, కార్మికులు, వ్యవసాయదారులు మొదలైన వారికిని తప్పకుండ [illegible] దగిన ప్రధానములగు హక్కులన్నిటిని వివరించునట్టి ఒక ప్రణాళిక సిద్ధపరచుటకు యీసభవారు మూంజే, ముఖర్జి, గోకులచంద్ర నారంగ్, కేట్కర్, అవగోంకర్, వరదరాజులు నాయుడుగార్లను ఒక ఉపసంఘముగా నియోగించుచున్నారు ఈసంఘములో యితరులను కూడా చేర్చుకొనుటకు వీరికి అధికారమీయబడుచున్నది. దీనిని మూడునెలలలోగా వీరు సిద్ధపరచి మహాసభ కార్యదర్శికి పంపవలెను"

హిందూమహాసభ ఉద్యమం

డా॥ బి. ఎస్. మూంజేగారు ఒక ముఖ్యమైన [illegible] తీర్మానమును సభలో ప్రవేశపెట్టిరి. దీనిమీద విషయనిర్ణయసభలో చర్చించినపుడు దానిని ప్రత్యేకముగా ఒక ఉపసంఘము నిర్ణయమునకు వదలివేసిరి. ఆతీర్మానము క్రిందివిధముగా ఉన్నది:—

"హిందూమహాసభ సూచించిన జాతీయవాంఛను తిరస్కరించి గ్రేట్‌బ్రిటను అధికారమును వదలుకొనుటకు సిద్ధముగా నుండక పోవుటచేతను పాకిస్థాన్ కోరు ముస్లిములు వివిధ మతాలమధ్య [illegible] నదని చెదరిపోవుటచేతను, ముఖ్యముగా బ్రిటిషుప్రభుత్వము పాకిస్థానును ప్రోత్సహించుటచేతను, ఇండియాను స్వతంత్రదేశముగా గ్రేట్‌బ్రిటను అంగీకరించునట్లు చేయుటకు ఒక ఉద్యమము ప్రారంభించవలెనని ఈసభవారు నిర్ణయించుచున్నారు. పాకిస్థాను కోరు ముస్లిములను [illegible] భారతదేశ అఖండత్వము చెడకుండ రక్షించుటకును—

హైటనుండి శత్రువుదాడిని, దేశములో అల్లరులను యెదుర్కొనుటకు హిందువులు సర్వసన్నాహము చేసికొనవలెను. యీసంరంభము హిందూబలము యేకీభవముగా నిర్వహించవలెను. ఒకవిధానమును 1943 ఏప్రిలు 30 లోగా తయారుచేయుటకు కార్యసమితికి అధికారమీయబడినది:"

తీర్మానము అందరిచే యేకగ్రీవముగా అంగీకరింపబడెను—

సెక్సోనా

సంభోగహీనతగల వయస్సుగలవారైన ముసలివారైన "సెక్సోనా" వాడినచో ఎల్లప్పటికొరకుపోవును. బయటివూతకు చాలాసిరపాయకరమైన ప్రకృతిసిద్ధమైన మందు-హానికరమైన వస్తువులు ప్రకటించెదరు-జాగ్రత్త. "సెక్సోనా"సంభోగహీనత, నపుంసకత్వమును పోగొట్టును. మరియు అన్నివయస్సులలో వీర్యవృద్ధిచేయును- నూర్లకొలది లాభమును పొందినారు-

[illegible]

హోలసేల్ ఏజంట్లు

యర్ల్ బ్రైట్ అండ్ కం

[illegible] సికింద్రాబాదు

[illegible]

[illegible] హైదరాబాద్

Musthafa anCo)

డి. రఘునాధ్ పిల్లే

ప్లాంకర్

[illegible]

[illegible]

నోటీసు

మింజానబు మల్లమ్మ జవుజె శిద్ది రాములు సా॥ రాజపేట చ ౧౩ అమర్దాదు ౧౩౫౧౧ఫ.

బనాం శిద్దిరాములు వల్దు అంతయ్య పద్మశాలి రాజపేట

నోటీస్సు వ్రాసి నీకుయతిల్లా యిచ్చుటంయిదికదా నీవుపెండ్లిచేసుకొని అందాజా ౮ సంవత్సరములు కావచ్చును నుమ్ము లను బ్రతుకు తెరువు కోసరం సోలాపురంకుకూడ తీసుకొనిపోయితివి అక్కడనేను బీమారిఅయినందున సొమ్ములు అన్నితీసుకొని నాయిలాజు చెయ్యజాలక అక్కడనుంచి నాతల్లితండ్రియింటికి తోలించిరి. నాతల్లితండ్రినా బీమారివారుఅప్పలుచేసిబాగుచేయించుకుంటూ నడుపుతవున్నారు. కాని నీవు యిదివరకు వక దినమున్నావచ్చి విచారించలేదు. యిదిగాక తిండికర్చులు మందుకర్చులుకూడ పంపించలేదు ఇప్పటిదాకా తిండి బట్ట యిలాజుఖర్చు నాలుగు నూర్ల [illegible] అయినదిఅని ఇదివరకు రెండు సార్లు నోటీసు ఇచ్చినను ఇనుకాకు అయినావు గాన మీకు ఈత్రవ్వయిచ్చి నన్ను ఎనిదిరోజులలోపలవచ్చి తీసుకపోవలసినది. వక వేళముద్దతు మొక్కరరానియెడల దావచేసి తీసుకొనగలను నేనుకూడ మాసమునం పోగలను అప్పుడు మీరు నామీదయేమిదావ వ కులంపంచాయితిచేసినప్పటికి యేమివుజరువుండదు. ఈ నోటీసు మనుకూకులేదు దీనిని కాపాడి పెట్టైనని వ్యాళఅప్పుడు అక్కరకు రాగలదు కాకీకు వదరు

మల్లమ్మ గౌరాయపల్లి

తా. రాయగిరి,

హిందువుల పండుగలు

వెల రు. 1-0-0

వలయువారు గోలకొండపత్రికకు వ్రాయండి

కాశీ యాత్రా చరిత్రలో

హైద్రాబాదు రాష్ట్రము

[illegible] గ్రామము [illegible] అదిబస్తీగ్రామము- [illegible] పదార్థాలున్న [illegible] ఆ గ్రామము హైద్రాబాదు రాజ్యములో చేరినది- [illegible] హైదరాబాదునవాబు [illegible] ఆ గ్రామము [illegible] జమీనుదారు [illegible] స్వతంత్రముగా [illegible] హైదరాబాదునవాబు [illegible] గ్రామాదులను [illegible]

సాపురము [illegible] హైదరాబాదు [illegible]

[illegible]

హైదరాబాదునకు [illegible] పెద్దబస్తీ అయినది- [illegible] చంద్రఘాటు అనుచున్నారు-

[illegible]

[illegible]

[illegible] హైదరాబాదులో [illegible]

[illegible]

[illegible]

[illegible]

కలకత్తాలో [illegible]

[illegible]

చందా వివరాలు

సంవత్సరము చందా 2 వార్షిక రూపాయలు

ఆరు నెలలకు ,, 1-0-0 ,,

బ్రిటిష్ ఇండియాలో సంవత్సర చందా 5 రూపాయలు

విడిప్రతి అణా 1

ప్రాతఃపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 68 | Published on every Monday and Thursday — Hyderabad Dn | 7—1—1942

ఇండియన్ సైన్సు కాంగ్రెసులో యువకుల ఆగ్రహము

జవహర్లాలుగారి ఉపన్యాసము చదివించుటకై పట్టుదల

కలకత్తా జనవరి [illegible]

[illegible]

రైతుసంఘముల మొరలు

[illegible]

ప్రతికలహడ్తాల్ దినము

మద్రాసు డిసెంబరు 31

[illegible]

ప్రతికలకు ప్రభుత్వప్రతిక్రియ

మద్రాసు జనవరి 3-

[illegible]

హిందూ స్వదేశమిత్రన్ ఎ దినతంతి [illegible] ను, దినమణి, ఆంధ్రపత్రిక [illegible] ఆంధ్రపత్రిక-

హిట్లరు నూతన సంవత్సర ప్రతిజ్ఞ

బెర్లిను రేడియోవారి నూతనసంవత్సరాది సందేశములో హిట్లర్ ఇట్లు ప్రతిజ్ఞ చేసినాడు-

[illegible]

హిట్లరు తలనొప్పి

[illegible]

జపాను ప్రధానమంత్రి హెచ్చరిక

[illegible]

మహబూబునగరుజిల్లా ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకసభ నియామకము

[illegible]

మం. రామచంద్రరావు,

జిల్లా కమిటీ అధ్యక్షుడు, ఆంధ్రమహాసభ

మహబూబునగరం,

రూజ్వెల్టుగారి నూతనసంవత్సర జ్ఞాపన

వాషింగ్టను జనవరి-

[illegible]

జర్మనీ బలస్థానములు

[illegible]

"ఇన్‌ఖిలాబ్" దినపత్రిక అభిప్రాయము—

"'కబీర్ సాహెబ్' చిత్రముయొక్క గుణవిశేషములను ప్రశంసించుటకు పదములు చాలకున్నవి, పూరి కథ, ఉత్తమమైన డైరెక్షన్, మనోహరమైన చిత్రలేఖనము -హిందువులకు ముసల్మానులకు ఇది పునర్విజ్ఞాపనముచేయునది."

నేమం, తనభర్తయైన నైరోవెంట తనపుట్టినింటినుండి వచ్చుచుండగా అడవిలో ఒకలేడి తనపిల్లకు పాలు త్రాగించుచుండగ చూచి "ఆహా! పిల్ల ఎంతఅందముగా యున్నది" అని అనెను: అంతలో దగ్గరనుండి "అమ్మా"అని ఒ పిల్లవాని ఏడ్పు వినవచ్చెను నేమం చాలాసంతోషించి; దగ్గరకుపోయి పిల్లవానిని ఎత్తుకొని ముద్దాడెను వారికి సంతానములేనందున ఇంటికితెచ్చుకొని తమస్వపుత్రుని వలె పోషించిరి ఆపిల్లవాడే "కబీర్ సాహెబ్"

యూనిటీ ప్రొడక్షన్ వారి కానుక.

★ కబీర్ సాహెబ్ ★

రమ్యమైన

★ చిత్రరాజము

దర్శకుడు:— రామేశ్వరశర్మ

నటీనటులు:— మెహతాబ్, పద్మాదేవి, జ్యోతిష్‌గుప్త, మహామాయ, రూపలేఖ మజహర్‌ఖాన్, బి వి కృష్ణ, కబీరు, భారత్ భూషన్, మొదలగువారు-

★ నిషాత్ సినిమా

గౌలిగూడ హైదరాబాదు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor: S. Prathap Reddy, B. A., B. L.